క్లుప్తంగా

ఉద్యమకారుడికి సన్మానం



ఉద్యమకారుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మలిదశ ఉద్యమకారులకు సన్మానం చేశారు. స్వరాష్ట్ర సాధనలో భాగస్వామి అయిన సీత పెద్దయ్యను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉద్యమ నేత బాలజీ సింగ్, జేఏసీ నాయకులు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి, ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జేఏసీ నాయకులు ఉన్నారు.

కళాకారులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చౌదరిపల్లిలో మల్లిఖార్జునస్వామి స్టేజి నాటకాన్ని ఇటీవల ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ నాటక ప్రదర్శన ఖర్చుల నిమిత్తం, ఆదివారం రూ. 5000 కళాకారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కనుమరుగవుతున్న కళలను చక్కని అభినయంతో, ఆట, పాటలతో ప్రదర్శించి కళలకు జీవం పోస్తున్నారని అన్నారు. కళలు పది కాలాల పాటు పదిలంగా ఉండాలంటే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మల్లేశ్, జంగయ్య, యాదయ్య, శ్రీకాంత్, మల్లయ్య, కళాకారులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి వేతనం వితరణ



జీతాన్ని విరాళంగా అందజేస్తున్న వర్ష

యాచారం: కొలువుల కల్పవల్లిగా పేరు గాంచిన నందివనపర్తి జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయాభివృద్ధికి ఓ యువతి తన మొదటి నెల జీతాన్ని విరాళంగా ఇచ్చి మొక్కులు తీర్చుకుంది. వివరాలు... నందివనపర్తి గ్రామానికి చెందిన కొండూరి అంజయ్య, కవిత దంపతుల కుమార్తె కొండూరి వర్షకు ఇటీవల ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉద్యోగం వచ్చింది. అమ్మవారి దయతోనే తనకు మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని ఆదివారం తన మొదటి నెల జీతం రూ. 41,735ను ఆలయ నిర్వాహకులకు అందజేసింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. వర్షను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి



విద్యార్థినితో మాట్లాడుతున్న కళాశాల లెక్చరర్లు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు కోరుతున్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలోని ఆమనగల్లు కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయని, నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ప్రయోజకులను చేయాలని లెక్చరర్లు కోరారు.

అంబరాన్నంటిన దశాబ్ది సంబురాలు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నాయకులు, ప్రజాప్రతినిధులు అమరుల చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించి, వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటామన్నారు. అలాగే, ఉద్యమకారులను సన్మానించారు.



ఇబ్రహీంపట్నం: అమరవీరుల స్థూపం వద్ద..



ఆమనగల్లు: కడ్తాల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి



ఇంజాపూర్‌లో అమరులకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ హరిత, తదితరులు



తుర్కయంజాల్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణలో సీపీఐ నాయకుడు యాదయ్య, ఇతర నేతలు



ఆమనగల్లులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్



తుర్కయంజాల్: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ సత్తయ్య , నాయలు



మాడ్గుల: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పద్మారెడ్డి , తదితరులు



తలకొండపల్లి: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, తదితరులు



ఇబ్రహీంపట్నం: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి



యాచారం: మండల పరిషత్ కార్యాలయం ఎదుట..



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద..



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎదుట..



ఇబ్రహీంపట్నం: మండల పరిషత్ కార్యాలయం వద్ద..



ఆమనగల్లు: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



తలకొండపల్లి: చంద్రధనలో జెండా ఆవిష్కరిస్తున్న కుమార్, తదితరులు



వీరన్నపల్లిలో జెండా ఆవిష్కరించిన డీటీ సంతోష్



మంచాల: ఆవిర్భావ వేడుకల్లో ఎంపీపీ నర్మద, నాయకులు

బీఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు



కడ్తాల్‌లో విజయోత్సవ ర్యాలీలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలో రాజీవ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, పంతు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ కమటం రాధమ్మ, నాయకులు రమేశ్, యాదయ్య, రమేశ్‌నాయక్, ప్రసాద్, సైదులు, అల్లాజీ, పరమేశ్, కేశవులు పాల్గొన్నారు.

కడ్తాలలో..

బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం ప్రజా విజయమని కడ్తాల జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, వైస్‌ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరాం నాయక్, గోపాల్, రమేశ్, చంద్రమౌళి, నాయకులు సేవ్యానాయక్, యాదయ్య, హరిచంద్, తులసీరాం నాయక్, భూనాద్, కృష్ణయ్య పాల్గొన్నారు.



ఆమనగల్లులో స్వీట్లు పంచుతున్న జెడ్పీటీసీ అనురాధ, నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి ఉన్నత పాఠశాలలో 2009–10వ సంవత్సరంలో పది చదివిన విద్యార్థులు, ఆదివారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ ఆలయ సన్నిధిలో సందడి చేశారు. పిల్ల, పాపలు, కుటుంబ సభ్యులతో కలిసి మైసిగండికి తరలివచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో, వృత్తుల్లో స్థిరపడిన వారు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి ఇక్కడికి చేరుకున్నారు. ఒక్కరినొక్కరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. తమ కుటుంబ సభ్యులను పరిచయం చేస్తూ, తాము చేసే పనులను గురించి తెలియజేశారు. ఆనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. నాటి జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, కాలీమ్, మహేశ్, రమేశ్, శ్రావణి, శ్రీలత, మమత, మహేశ్వరి, శక్రు, రవి, బాను, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



సీసీ కెమెరాలు ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. పట్టణంలోని ఉదయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. కాలనీవాసుల సహకారంతో కౌన్సిలర్ లక్ష్మణ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ రఘు, కాలనీవాసులు నాగయ్య, వెంకటయ్య, యాదగిరి, గుండాలు, నర్సింహా, సత్తయ్య, వెంకటేశ్, శ్రీకాంత్, శ్రీను, రాజు, విజయ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని పెద్దూర్ తండాకు చెందిన కిరణ్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రూ. 4000 ఆర్థిక సహాయం అందజేశారు.

తలకొండపల్లిలో..

మండల కేంద్రానికి చెందిన తిరుమణి శివరాజుగౌడ్ (60) అనారోగ్యంతో మృతి చెందాడు. తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌడసంఘం మండలాధ్యక్షుడు కుమార్‌గౌడ్, రవిగౌడ్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.